దోమలు చంపేస్తున్నాయ్..

పారిశుధ్యం పడకేసినా పట్టని అధికారులు

- అల్లాపూర్, మూసాపేట్ డివిజన్‌లలో విజృంభిస్తున్న దోమలు
- రాత్రింబవళ్లూ కంటికి కునుకే కరువైందని ఆవేదనవ్యక్తం చేస్తున్న ప్రజలు





డ్రోన్‌ను సున్నం చెరువులోకి పంపి నియంత్రిస్తున్న అధికారులు

అల్లాపూర్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్, మూసాపేట్ డివిజన్‌లలో పారిశుధ్యం పడకేసింది. కాలంకాని కాలంలో వానలు, శీతాకాలం, ఆపై కాలుష్యం కారణంగా మునుపెన్నడూ లేనంతగా దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దోమల బెడద ఉన్నా, వాటిని అరికట్టడానికి ఇంతకుముందు మాదిరి చర్యలు కనిపించటం లేదంటూ కాలనీ వాసులు వాపోతున్నారు. ఓవైపు అధికారులు హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దుతామని ప్రణాళికలు రచిస్తుంటే సాధారణ మునిసిపాల్టీ స్థాయి పారిశుద్యానికి కూడా దిక్కులేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్లాపూర్ డివిజన్‌లోని జనప్రియనగర్, పర్వత్ నగర్, శ్రీ వివేకానంద నగర్ నుంచి మొదలు గాయత్రినగర్, లక్ష్మీనగర్, జ్యోతినగర్, సఫ్దర్ నగర్ ఇలా ఏ నగర్ పేరు తల్చుకున్నా దోమల నగరంలా అల్లాపూర్ మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు చెత్త కుప్పలు, రైల్వే ట్రాక్, మరో వంక కాలుష్యంతో నిండిన సున్నం చెరువు, శివబస్తీ కుంట.. వెరసీ అల్లాపూర్ డివిజన్ దోమలకు స్వర్గ ధామంలా మారింది. 'దోమలు బాబోయ్ దోమలు' అంటూ అల్లాపూర్ డివిజన్‌లోని దాదాపు కాలనీలన్నీ మొరబెట్టుకుంటున్నా వినే నాథుడే కరువయ్యాడు. పగలూ రాత్రి తేడా లేకుండా కుట్టేస్తున్నాయంటూ వాపోయే వారు కొందరైతే, నిద్ర కరువై రోగాల బారిన పడుతున్నామని మరికొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



డ్రోన్‌కు బిగించిన పాత్రలో లార్విసైడ్ ద్రావణాన్ని నింపుతున్న ఎంటమాలజి సిబ్బంది

గుర్రపుడెక్క కూడా కారణమే..

దోమల ప్రాబల్యానికి ప్రధాన కారణాల్లో చెరువుల్లో పరచుకునే గుర్రపుడెక్క ఒకటి. అల్లాపూర్ చుట్టూ కాముని చెరువు, మైసమ్మ చెరువు, సున్నం చెరువులు ఉండగా, వాటిల్లో గుర్రపుడెక్క పరచుకోవటంతో కూడా దోమలు విజృంభిస్తున్నాయి. మైసమ్మ చెరువు పరిసర బస్తీలలో చెరువు కట్ట ఇవతల గుర్రపుడెక్క పరచుకోవటంతో పేదలు నివసించే ఆ ప్రాంతం అంతా దోమలమయం అవుతోంది. సాయంత్రం అయితే చాలు రాజీవ్‌గాంధీ నగర్‌లో తలుపులు మూసుకుని ఇంట్లోనే నిర్బంధంగా ఉండాల్సిందే అంటూ స్థానికుడొకరు తన గోడు వెళ్లబోసుకున్నారు. కాముని చెరువులో మాత్రం ఇటీవల గుర్రపుడెక్కను తొలగించారు.

జీహెచ్‌ఎంసీ యాప్ ద్వారా ఫిర్యాదుల వెల్లువ

జీహెచ్‌ఎంసీ యాప్ ద్వారా దోమల బెడద అంటూ శుక్రవారం ఒక్కరోజే పదుల సంఖ్యలో ఫిర్యాదు చేశారని సమాచారం. అయినా అధికారులు, సిబ్బందిలో ఎలాంటి చలనం లేదంటూ అల్లాపూర్ డివిజన్‌లోని గాయత్రినగర్, తులసి నగర్, లక్ష్మీనగర్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

> దోమల బెడద విషయమై తాజాగా, శనివారం, సున్నం చెరువు ప్రాంతంలో నిర్మూలనా ప్రక్రియ మొదలైంది. కార్పొరేటర్ సబీహా బేగం సమక్షంలో సున్నం చెరువులో డ్రోన్ సహాయంతో 'మస్కిటో లార్విసైడ్ ఆయిల్'ను వెదజల్లారు. ఈ సందర్భంగా మాట్లాడిన కార్పొరేటర్ సబీహా బేగం, లార్విసైడ్ ద్రావణం పిచికారీతో దోమలు వృద్ధి చెందకుండా ఉండి క్రమేపి దోమల నియంత్రణకు దారితీస్తుందన్నారు.



గుర్రపుడెక్కతో నిండిన కాముని చెరువు

ఎంటమాలజీ చేతులెత్తేసిందా?

దోమల నిర్మూలన, వాటినరికట్టేందుకు జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ విభాగం తీసుకుంటున్న చర్యలు అరకొరగానే ఉంటున్నాయి. గతంలో చెరువులపైన డ్రోన్‌లను ప్రయోగించి దోమల వృద్ధిని అరికడతామని చెప్పిన అధికారులు అంతటితోనే దోమల నివారణ చర్యలు ఆపేశారని స్థానికులు వాపోతున్నారు. స్వచ్ఛ హైదరాబాద్ అంటూ రకరకాల అవగాహన కార్యక్రమాలు చేపట్టిన జీహెచ్‌ఎంసీ అధికారులు దోమల వ్యాప్తి నిరోధించడంలో ఎలాంటి క్రియాశీలక చర్యలు తీసుకోవటం లేదు సరికదా.. వాటి నిర్మూలనకై ఎలాంటి చర్యలు చేపట్టం లేదు. కేవలం ఇళ్ల గేట్లపై దోమల వృద్ధిని ఎలా అరికట్టాలో సూచించే స్టిక్కర్లను అంటించటంతోనే తమ బాధ్యత తీరిపోయిందన్నట్టు ఎంటమాలజీ, జీహెచ్‌ఎంసీ అధికారులు వ్యవహరిస్తున్నారు. వీటికోసం లక్షల రూపాయలు వెచ్చిస్తున్నా ఫలితం ఏ మాత్రం కనిపించటం లేదు.

ఆగిపోయిన ఫాగింగ్

ఫాగింగ్ లేక నెలలు గడుస్తోందని, ఇంత భారీ మోతాదులో దోమలు వ్యాప్తి చెందినా కనీసం రొటీన్‌గా చేయాల్సిన ఫాగింగ్ కూడా చేయటంలేదని కాలనీ వాసులు చెబుతున్నారు. సాయంత్రం అయ్యిందంటే రోజూ ఓ అరగంట నుంచి గంట పాటూ దోమల బ్యాట్ పట్టుకోవాల్సిందేనని లేదంటే దోమల బెడదతో ఇంట్లో ఉండలేని పరిస్థితని గాయత్రి నగర్‌కు చెందిన వెంకటేశ్ తెలిపారు. వారానికోసారి, ప్రతీ ఆదివారం ఉదయం పది గంటలకు పది నిమిషాల పాటు ఇంట్లో నీటిని పరిశీలించాలని, నిల్వ నీటిని పారేయాలంటూ ప్రజాప్రతినిధులు గతంలో ప్రకటనలిచ్చారు. ఈసారి ఆపాటి చర్యలు కూడా తీసుకోలేదు.

వ్యాధుల బారిన పడుతున్నాం



కొంత కాలంగా దోమల బెడద విపరీతంగా పెరిగిపోయింది. ఇల్లూ, వాకిలీ తేడా లేకుండా దోమలు తమ ప్రతాపాన్ని మనుషుల మీద చూపిస్తున్నాయి. ఫాగింగ్, పిచికారీ చేయటం లేదు. వ్యాధుల బారిన పడుతున్నాం.

- మౌనిక, ఉద్యోగి, అల్లాపూర్

ఆలౌట్, దోమ తెరలు వాడుతున్నా లాభం లేదు



నార్త్ నుంచి పొట్టచేత పట్టుకుని వచ్చిన వాళ్లం. పెయింటింగ్ పనులు చేస్తుంటా. ఇంత ఎక్కువగా దోమలుంటాయని ఊహించలేదు. ఇంటి అద్దె తక్కువగా ఉందని రైల్వే స్టేషన్ పరిసరాల్లో రూము తీసుకున్నాం. ఆలౌట్లు, జెట్ బిళ్ళలు, దోమ తెరలు.. ఇలా అన్నీ వినియోగిస్తున్నాం. కంటి నిండ నిద్ర పట్టడం లేదు.

- బల్వంత్ యాదవ్, రాజీవ్ గాంధీ నగర్



ప్రభుత్వ స్థలంలో నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తున్న కూకట్‌పల్లి మండల అధికారులు

ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాల కూల్చివేత

హైదర్‌నగర్, డిసెంబరు21 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ రైతు బజార్ సమీపంలోని పరికిచెరువు మత్తడి సమీపంలోని సర్వేనెంబర్ 336లోని ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ కట్టడాలను అధికారులు శనివారం కూల్చివేశారు. గుట్టుచప్పుడు కాకుండా రాత్రికిరాత్రే గదులు నిర్మించి, కబ్జాదారులు జేబులు నింపుకుంటున్నారు. సమాచారం అందుకున్న కూకట్‌పల్లి మండల అధికారులు నిర్మాణాలను కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా గదులు నిర్మించి కరెంటుమీటర్లు ఏర్పాటుచేసి కొందరు అమ్మకాలు చేపడుతున్నారు. విద్యుత్ సిబ్బందికి నోటరీ పేపర్లకు కరెంటు మీటర్లు ఇవ్వొద్దని ప్రభుత్వ పెద్దలు హెచ్చరిస్తున్నా.. భూ కబ్జాదారులు ఇచ్చే కాసులకు కక్కుర్తిపడి మరింత రేచిపోతున్నారని స్థానికులు వాపోతున్నారు. కబ్జాలపై సంక్షేమసంఘం సభ్యులు మండల అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో మండల తహసీల్దార్ స్వామి ఆదేశాలమేరకు ఆర్ఐ అగస్త్యన్ సిబ్బందితో కలిసి కూల్చివేతలు చేపట్టారు.



వైద్యులు, సిబ్బందితో మాట్లాడుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీలో బస్తీ దవాఖానా తనిఖీ

హైదర్‌నగర్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఆల్విన్ కాలనీ ఫేజ్-1లో ఉన్న బస్తీ దవాఖానాను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు రోగులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. దవాఖానాలో మాత్రల కొరత ఉందని తెలిసిందని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, పోశెట్టిగౌడ్, వెంకటేష్‌గౌడ్, కుమారచారి, రాంరెడ్డి, రఘు, నరసింహరెడ్డి, హేమలత పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడ ఆదర్శ్‌నగర్‌లోని గ్లోరియస్ ప్రార్థనా మందిరం పాస్టర్ ఎంఎం సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సెమీక్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో రెవ ఏడివి ప్రసాద్ , ఎంరాజు, సామ్ జాషవ, జయరాజు, గోపి, శైలిస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మూసాపేట డివిజన్‌కు చెందిన జి.సత్తయ్యకు మంజూరైన సీఎం ఫండ్ రూ.1.50 లక్షల చెక్కును తన క్యాంపు కార్యాలయంలో అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

- హైదర్‌నగర్ (ఆంధ్రజ్యోతి)



వివేకానందనగర్ డివిజన్ వీకర్‌సెక్షన్‌కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వే పరిశీలన

హైదర్‌నగర్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ వీకర్‌సెక్షన్‌కాలనీ, వెంకటేశ్వర్‌నగర్ ఇందిరమ్మ ఇళ్ల పథకంకు సర్వేనిర్వహించారు. ఈ సర్వేలో సీఓ పాపగౌడ్ సిబ్బందితోపాటు కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, దరఖాస్తు చేసుకున్న 50మంది లబ్ధిదారులు వస్తే వారిలో సుమారు 30మంది వరకు ఈ పథకంలో ఆన్‌లైన్‌లో ఎంట్రీ లేదని చెబుతున్నారన్నారు. 20 మందిలో ఐదు స్కీంలకు దరఖాస్తు చేసుకుంటే ఏదో ఒకటి, రెండు స్కీంలు మాత్రమే ఆన్‌లైన్‌లో ఎంట్రీలు ఉన్నాయని సర్వేఅధికారులు చెప్పారన్నారు.



2కె రన్‌లో పాల్గొన్న విద్యార్థులు, యువత

డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం 2కె రన్

ఖైరతాబాద్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులపై నిఘా పెడుతూ చెడు వ్యసనాల బారిన పడకుండా చూడాలని పద్మభూషణ్ కోడూరు ఈశ్వర వరప్రసాద రెడ్డి సూచించారు. శనివారం తెలంగాణ విద్యా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ 2కె రన్‌ను పాలకుర్తికి చెందిన ఝాన్సీ రాజేందర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ఆల్విన్‌కాలనీలో ఆడంబరంగా

హైదర్‌నగర్, డిసెంబరు21 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని సాయి కల్యాణ మండపంలో యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 24వ ఐక్య క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు అనిల్‌రెడ్డి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఏసు క్రీస్తు బోధనలు శాంతి, అహింస, ఆచరణీయమన్నారు. కార్యక్ర మంలో నాయకులు ఆదర్శ్, రాజు, ఫారూఖ్, ఆనంద్, నరహరి, అరవింద్, వాసు తదితరులు పాల్గొన్నారు.

రేపు టెంపుల్ బస్టాప్‌లో..

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ టెంపుల్ ప్రాంగణంలో ఈనెల 23న సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొక్కిలగడ్డ ఫణీంద్ర కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.



మూసాపేట్ జనతానగర్ క్రైస్ట్ గ్రాస్పెల్ చర్చిలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు హాజరైన మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్‌కుమార్, పగుడాల బాబురావు



ధ్యానంతో ఒత్తిడి మాయం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ధ్యానం దినోత్సవం సందర్భంగా మూసాపేట్‌లోని పంచశీల హైస్కూల్లో మెడిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ధ్యానం వల్ల ఏకాగ్రత పెరగడంతో పాటు ఒత్తిడిని జయించి విద్యార్థులు చదువులో బాగా రాణిస్తారని సూచించారు.

పోలీసులకు అవసరమే: ప్రపంచ ధ్యానం దినోత్సవం సందర్భంగా శనివారం కూకట్‌పల్లిలోని ఎన్‌ఆర్‌సీ గార్డెన్‌లో ఏసీపీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ధ్యానంపై అవగాహన కల్పించారు. హోమ్ గార్డ్ నుంచి ఎస్‌హెచ్‌వో వరకు హాజరయ్యారు. ధ్యానం వల్ల ప్రశాంతత తో పాటు ఆరోగ్యంగా ఉంటారన్నారు.



వంటకాల ప్రదర్శన



కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు21 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ధనలక్ష్మీ సెంటర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం తెలంగాణ ఆహారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషక విలువలతో కూడిన వంటకాలతో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని హెచ్ఎం. మీనారాజకుమారి వివరించారు.

అనాథలకు అన్న సమారాధన



కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): వసంతనగర్‌లోని సేవ్ ఏ లైఫ్ సేఫ్టీ ఫర్ హ్యుమ్యానిటీ సంస్థ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం చౌటుప్పల్ పుణ్య రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని అమ్మానాన్న అనాథాశ్రమంలో 600 మందికి అన్న సమారాధన చేసినట్లు అధ్యక్షులు సూరగాని రాణాప్రతాప్ తెలిపారు.

మెట్రోలో మహిళల భద్రతకు ప్రాధాన్యం

(5వ పేజీ తరువాయి)

వరకు మహిళా కెప్టెన్ల ద్వారా ఫస్ట్‌మైల్, లాస్ట్‌మైల్ కనెక్టివిటీని అందిస్తే ఆ వర్గానికి చెందిన ప్రయాణికులకు మరింత ధైర్యం, అనుకూలత ఉంటుందన్నారు. నగరంలో మెట్రో రెండోదశ విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఓల్డ్‌సిటీలో త్వరలో కూల్చివేత పనులను ప్రారంభిస్తామన్నారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 1100 ఆస్తులు మెట్రో నిర్మాణంలో పోతున్నాయని, ఆస్తులు కోల్పోతున్నవారికి గజానికి రూ.81వేల పరిహారం అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

గ్రీన్ ట్యాక్సీలు తీసుకొస్తాం: వరదరాజన్

రానున్న రోజుల్లో నగరంలో ఫస్ట్‌మైల్, లాస్ట్‌మైల్ కనెక్టివిటీ కింద మెట్రో స్టేషన్ల నుంచి రోజుకు 2 లక్షల మందికి సేవలందిస్తామని ఎల్‌అండ్‌టీ చీఫ్ స్ట్రాటజిక్ ఆఫీసర్ మురళీవరదరాజన్ అన్నారు. ప్రధానంగా గ్రీన్ ట్యాక్సీలను అందుబాటులోకి తీసుకొచ్చి కాలుష్యాన్ని అరికట్టేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. ఎల్ అండ్‌టీ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రిషివర్మ మాట్లాడుతూ 2021లో ర్యాపిడో సంస్థతో తాము ఒప్పందం చేసుకున్నామని, ప్రస్తుతం రోజుకు 45వేల మంది ఫస్ట్ మైల్, లాస్ట్‌మైల్ కనెక్టివిటీని సేవలు పొందుతున్నారని, రానున్న రోజుల్లో 75వేల మంది వినియోగించుకునేలా కృషి చేస్తామన్నారు. ర్యాపిడో కోఫౌండర్ పవన్ మాట్లాడుతూ.. నగరంలో బైక్‌లు, ఆటోలు, కార్ల ద్వారా తాము ప్రతిరోజు 2.7 లక్షల మందికి సేవలందిస్తున్నట్లు చెప్పారు. మెట్రో స్టేషన్ల నుంచి 0-3 కిలోమీటర్ల వరకు 30, 3-4 కిలోమీటర్లకు రూ.40, 4-5 కిలోమీటర్లకు రూ.50 చొప్పున చార్జీలను తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎల్‌అండ్‌టీ అధికారులు, ర్యాపిడో సిబ్బంది పాల్గొన్నారు.

భాషా సంస్కృతుల పరిరక్షకుడు 'వరప్రసాద్ రెడ్డి'

- సాహిత్య, సేవా రంగాల్లో సేవలను కొనియాడిన వక్తలు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రాణాధారమైన టీకాలను మానవాళికి అందించడమే కాకుండా, తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణను ఒక మహోద్యమంలా నిర్వహిస్తున్న మానవతావాది శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకుడు వరప్రసాద్‌రెడ్డి అని ఆచార్య ఎల్లూరి శివారెడ్డి కొనియాడారు. ఆయన ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందిస్తూ, సమాజంపై తన బాధ్యతను నిర్వర్తిస్తున్న సౌజన్యశీలి అని శ్లాఘించారు. శాంతా వసంతా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్తు సభామందిరంలో మనసు ఫౌండేషన్ నిర్వాహకుడు మన్నం వెంకటరాయుడుకు 'వేంకటరమణారెడ్డి సాహితీ సేవారత్న' పురస్కారాన్ని, ప్రఖ్యాత సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు 'డా.వరప్రసాద్‌రెడ్డి ఉత్తమ సాహితీవేత్త' అవార్డును తెలంగాణ ప్రభుత్వ మాజీ సలహాదారుడు కేవీ రమణాచారి చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు పురస్కారాన్ని అందజేశారు. అనంతరం రమణాచారి మాట్లాడుతూ తల్లిదండ్రులు శాంత, వేంకట రమణారెడ్డి స్మారకంగా సాహితీమూర్తులు, కళాకారులను ప్రోత్సహిస్తూ అవార్డులు ఇవ్వడం గొప్పవిషయం అని ప్రశంసించారు. భాషా సంస్కృతుల పట్ల అపారమైన గౌరవంతోనే సమాజానికి తమ వంతు బాధ్యతగా సేవలందిస్తోన్న కవులు, కళాకారులను గుర్తించి, ఆ సేవామూర్తులను ప్రతి ఏటా సత్కరిస్తున్నామని శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకుడు పద్మభూషణ్ అవార్డు గ్రహీత వరప్రసాద్‌రెడ్డి తెలిపారు. మనసు ఫౌండేషన్ ద్వారా మన్నం వెంకటరాయుడు చేస్తున్న సాహిత్య కృషి అనితరసాధ్యమైనది అంటూ కొనియాడారు. సుద్దాల అశోక్‌తేజ పాటలకు తాను అభిమాని అని వరప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధానకార్యదర్శి జె.చెన్నయ్య, శాంతా వసంతా ట్రస్ట్ కార్యదర్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



శాంతా వసంతా ట్రస్ట్ ఆధ్వర్యంలో సుద్దాల అశోక్‌తేజ, మన్నం వెంకటరాయుడుకు పురస్కారాల ప్రదానోత్సవం చిత్రంలో వరప్రసాద‌రెడ్డి, రమణాచారి తదితరులు

క్రాఫ్ట్ మేళా.. భళా!

ఆకట్టుకుంటున్న చేనేత ఉత్పత్తులు ● అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు



క్రాఫ్ట్ మేళాలో సందర్శకులు





శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న కళాకారులు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ శిల్పారామంలో కేంద్ర జౌళిశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా క్రాఫ్ట్ మేళాలో చేనేత హస్తకళా ఉత్పత్తులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. డిసెంబరు 31 వరకు కొనసాగనున్న ఈ మేళాలో పలు రాష్ట్రాలకు చెందిన చేనేత వస్త్రాలు, గద్వాల్, పోచంపల్లి, నారాయణపేట, వరంగల్ దర్రిస్, శ్రీకాళహస్తి చెక్క బొమ్మలు, టెర్రకోట, వుడ్‌కార్వింగ్, గుజరాత్ డ్రెస్సెస్, బ్యాగులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. శనివారం రిచ్మండ్, వర్జీనియా యునైటెడ్ స్టేట్స్ నుంచి వచ్చిన అమేయ కింగ్ బృందం అనూష, ఉదితా, వింధ్య కూచిపూడి నృత్య ప్రదర్శనలు అలరించాయి. సిద్ధేంద్ర శృతి, హనుమాన్ చాలీసా, తిల్లాన, మంగళం లాస్య ధృత వారు మోహినియాట్టం, ఒడిశా నృత్య ప్రదర్శనలో చొక్కెట్టు, నమ్మి, బసంత్ పల్లవి, వక్రతుండ, ధనశ్రీ తిల్లాన అంశాలను ప్రదర్శించారు. ఆల్ ఇండియా క్రాఫ్ట్ మేళాలో 450 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.


నిందితులను చూపిస్తున్న ఎస్పీ చెన్నూరి రూపేష్, టీనాబ్ ఎస్పీ సాయిచైతన్య

డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరి అరెస్ట్

- కోటి విలువైన ఎండీఎంఏ డ్రగ్స్ సీజ్

పటాన్‌చెరు, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): కొత్త సంవత్సరం వేడుకలు దగ్గరపడుతున్న వేళ హైదరాబాద్ నగర శివారులో భారీగా ప్రమాదకరమైన డ్రగ్స్ రాకెట్‌ను పోలీసులు గుట్టురట్టు చేశారు. శనివారం పటాన్‌చెరు పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరిరూపేష్, తెలంగాణ నాబ్ ఎస్పీ సాయిచైతన్యలు వివరాలను వెల్లడించారు. ముంబాయి ఇస్లాంపూర్ సమీపంలోని సూర్యానగర్‌కు చెందిన మహ్మద్ సలీం అబ్దుల్ హమీద్‌షేక్(30), ముంబాయి విక్రోలీ వెస్ట్‌కు ప్రాంతానికి చెందిన ముకేష్‌దూబే(30), రయీజ్ రియాజ్ షేక్(33) అనే ముగ్గురు నిందితులు ఢిల్లీలోని జెర్రీ(40), జిమ్మీ(40) అనే నైజీరియన్ డ్రగ్స్ పెడ్లర్‌ల వద్ద ఎండీఎంఏ డ్రగ్స్‌ను కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తుంటారు. ఈ క్రమంలో హైదరాబాద్ బాలాపూర్ ప్రాంతానికి చెందిన షేక్ అమర్ అనే మరో డ్రగ్ పెడ్లర్‌తో సంబంధాలు ఏర్పడ్డాయి. తరచూ ముంబాయి వెళ్లి వారి నుంచి షేక్ అమర్ డ్రగ్స్‌ను కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయించి సొమ్ము చేసుకుంటాడు. పది రోజుల క్రితం షేక్ అమర్ ముంబాయి వెళ్లి 320 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను కొనుగోలు చేసి నగరంలోని పలు ప్రాంతాల్లో విక్రయించాడు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా భారీగా డ్రగ్స్ విక్రయించేందుకు పథకం వేశారు. ఈ సారి షేక్ అమర్ వెయ్యి గ్రాముల డ్రగ్స్‌ను ఆర్డర్ చేశారు. షేక్ అమర్‌కు డ్రగ్స్ డెలివరీ చేసేందుకు ముంబాయి నుంచి మహ్మద్ సలీం అబ్దుల్ హమీద్ షేక్, ముఖేష్ దూబేలు శుక్రవారం సాయంత్రం పటాన్‌చెరు పోలీసుస్టేషన్ పరిధిలోని ఇస్నాపూర్‌కు చేరుకున్నారు. డ్రగ్స్ విక్రయిస్తున్నారన్న సమాచారం అందుకున్న పటాన్‌చెరు పోలీసులు, యాంటీ నార్కోటిక్ బ్యూరో బృందం వలపన్ని నిందితులిద్దరిని పట్టుకున్నారు. ఈ డ్రగ్స్ డీలింగ్‌లో సంబంధాలు ఉన్న రాయిజ్ రియాజ్ షేక్, బాలాపూర్‌కు చెందిన లోకల్ పెడ్లర్ షేక్ అమర్, నైజీరియన్ గ్యాంగ్ పరారీలో ఉన్నారు. వారిని సైతం పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ చెన్నూరి రూపేష్, నాబ్ ఎస్పీ సాయిచైతన్యలు విలేకరులతో మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాలను విక్రయించే వారి సమాచారం 8712656777 ఫోన్ చేసి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.


విద్యార్థికి చెక్కును అందజేస్తున్న లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ విజయ్‌కుమార్

ఎంబీఏ విద్యార్థికి లయన్స్ క్లబ్ చేయూత

చందానగర్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎంబీఏ విద్యను అభ్యసిస్తున్న చందానగర్‌కు చెందిన తేజస్వినికి లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హోప్ ఆర్థిక సాయం అందేశారు. లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కొండా విజయ్‌కుమార్ రూ.20 వేల చెక్కును శనివారం విద్యార్థినికి అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బసిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ట్రెజరర్ రెడ్డిప్రవీణ్‌రెడ్డి, సందీప్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

చందానగర్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ కార్పొరేట్ మంజులరెడ్డి నివాసంలో సెమీ క్రిస్మస్ నిర్వహించారు. ఈ వేడుకల్లో డివిజన్ పరిధిలోని పాస్టర్లు, కార్పొరేటర్ మంజులరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేటర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు రఘునాథ్‌రెడ్డి, నరేందర్‌బల్లా, సందీప్‌రెడ్డి, పాస్టర్లు ఆంటోని, ఏలియా, డేనియల్, కరుణాకర్, మోసెస్ సునీల్, నతానియేల్ తదితరులు పాల్గొన్నారు.

గుల్‌మొహర్‌పార్కు కాలనీలో

గచ్చిబౌలి, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ గుల్‌మొహర్ పార్కుకాలనీలో సెమీ క్రిస్మస్ వేడుకలు కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్‌ఖాసీం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలపించిన క్రిస్మస్ గీతాలు, పాస్టర్ జి.నిరంజన్ అందించిన క్రిస్మస్ సందేశం ఆకట్టుకుంది. కేక్ కట్‌చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఆనంద్‌కుమార్, మోహన్‌రావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

మెట్రోలో మహిళల భద్రతకు ప్రాధాన్యం

(5వ పేజీ తరువాయి)

వరకు మహిళా కెప్టెన్ల ద్వారా ఫస్ట్‌మైల్, లాస్ట్‌మైల్ కనెక్టివిటీని అందిస్తే ఆ వర్గానికి చెందిన ప్రయాణికులకు మరింత ధైర్యం, అనుకూలత ఉంటుందన్నారు. నగరంలో మెట్రో రెండోదశ విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఓల్డ్‌సిటీలో త్వరలో కూల్చివేత పనులను ప్రారంభిస్తామన్నారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 1100 ఆస్తులు మెట్రో నిర్మాణంలో పోతున్నాయని, ఆస్తులు కోల్పోతున్నవారికి గజానికి రూ.81 వేల పరిహారం అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

గ్రీన్ ట్యాక్సీలు తీసుకొస్తాం: వరదరాజన్

రానున్న రోజుల్లో నగరంలో ఫస్ట్‌మైల్, లాస్ట్‌మైల్ కనెక్టివిటీ కింద మెట్రో స్టేషన్ల నుంచి రోజుకు 2 లక్షల మందికి సేవలందిస్తామని ఎల్అండ్‌టీ చీఫ్ స్ట్రాటజిక్ ఆఫీసర్ మురళీవరదరాజన్ అన్నారు. ప్రధానంగా గ్రీన్ ట్యాక్సీలను అందుబాటులోకి తీసుకొచ్చి కాలుష్యాన్ని అరికట్టేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. ఎల్అండ్‌టీ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రిషివర్మ మాట్లాడుతూ 2021లో ర్యాపిడో సంస్థతో తాము ఒప్పందం చేసుకున్నామని, ప్రస్తుతం రోజుకు 45వేల మంది ఫస్ట్‌మైల్, లాస్ట్‌మైల్ కనెక్టివిటీని సేవలు పొందుతున్నారని, రానున్న రోజుల్లో 75వేల మంది వినియోగించుకునేలా కృషి చేస్తామన్నారు. ర్యాపిడో కోఫౌండర్ పవన్ మాట్లాడుతూ.. నగరంలో బైక్‌లు, ఆటోలు, కార్ల ద్వారా తాము ప్రతిరోజు 2.7 లక్షల మందికి సేవలందిస్తున్నట్లు చెప్పారు. మెట్రో స్టేషన్ల నుంచి 0-3 కిలోమీటర్ల వరకు 30, 3-4 కిలోమీటర్లకు రూ.40, 4-5 కిలోమీటర్లకు రూ.50 చొప్పున చార్జీలను తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎల్అండ్‌టీ అధికారులు, ర్యాపిడో సిబ్బంది పాల్గొన్నారు.

ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ కష్టాలు


రాయదుర్గం దాబా సర్కిల్, ఖాజాగూడ వద్ద స్తంభించిన వాహనాలు

నిత్యం ట్రాఫిక్‌జాంతో వాహనదారులకు ఇబ్బందులు

- సమయం వృథా అవుతోందని ఆందోళన
- సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తోన్న ప్రజలు

రాయదుర్గం, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని గుల్‌మొహర్‌పార్కు కాలనీలో ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటోంది. గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుని వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి నుంచి నల్లగండ్లకు వెళ్లేందుకు ఫ్రీలెఫ్ట్ ఉన్నప్పటికీ ట్రాఫిక్ పోలీసులు కనిపించకపోతుండటంతో వాహనదారులు ఇష్టానుసారం వెళ్తున్నారు. దీంతో సమస్యలు తలెత్తుతున్నాయి. బొటానికల్ గార్డెన్ చౌరస్తాలో గచ్చిబౌలి నుంచి మసీద్‌బండ, శ్రీరాంనగర్, రాఘవేంద్రకాలనీ, లింగంపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లేవారు ఈ చౌరస్తాల నుంచి వెళ్లాల్సి ఉంటుంది. ఇక్కడ కూడా ఫ్రీలెఫ్ట్ నిర్వహణ సరిగా లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కొండాపూర్ చౌరస్తాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. హఫీజ్‌పేట నుంచి కొండాపూర్ మీదుగా మాదాపూర్ వెళ్లేవారు నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సమస్యను పరిష్కరించాల్సిన ట్రాఫిక్ పోలీసులు మాత్రం ఫొటోలు తీసి చలాన్లు విధించడానికే పరిమితమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

నిత్యం నరకమే..

గచ్చిబౌలి ఖాజాగూడ గ్రామంలో యూటర్న్ తీసుకునేందుకు సుమారు కిలోమీటర్ దూరం తిరిగి రావాల్సి ఉండటంతో ఎదురుగా ఉన్న రోడ్డులో యూటర్న్ తీసుకునేందుకు రాంగ్‌రూట్‌లో వెళ్తున్నారు. దీంతో ఉదయం విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఖాజాగూడ నుంచి ప్రధాన రహదారిపైకి వచ్చే టి జంక్షన్ వద్ద రోడ్డు ఇరుకుగా ఉండటంతో అక్కడ నుంచి రాంగ్‌రూట్‌లో వాహనదారులు వెళ్తుండటంతో ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుంది. అదేవిధంగా దాబా సర్కిల్ వద్ద సిగ్నల్ ఫ్రీ విధానం అమలు చేస్తునపట్టికీ టి జంక్షన్ వద్ద రోడ్డు ఇరుకుగా ఉండటంతో ట్రాఫిక్ జామ్ అవుతోంది. డీఎల్ఎఫ్ నుంచి ట్రిపుల్ ఐటీ సర్కిల్ వైపు వచ్చే వాహనాలు యూటర్న్ తీసుకోవడంతో ఉదయం 11గంటల వరకు ఐటీ ఉద్యోగుల వాహనాలతో ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. ఈ సమయంలో ట్రిపుల్ ఐటీ నుంచి సెంట్రల్ యూనివర్సిటీ రోడ్డులో సుమారు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోతోంది. దీంతో వాహన దారులు నిత్యం నరకం చూస్తున్నారు.

ట్రాఫిక్ సమస్యను తగ్గించాం



ఉదయం, సాయంత్రం వేళల్లో ఇరుకుగా ఉండే రోడ్లలో వాహనాలను వన్‌సైడ్ మళ్లించి ట్రాఫిక్ సమస్యను కొంతమేరకు తగ్గించగలిగాం. రాయదుర్గం మల్కం చెరువు వైపు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వాహనాలను మళ్లించడం ద్వారా ట్రాఫిక్ సమస్య తగ్గుముఖం పడుతోంది. సాయంత్రం 4 నుంచి రాత్రి 9 గంటల వరకు గచ్చిబౌలి,నానక్‌రాంగూడ, బయోడైవర్సిటీ మీదుగా మెహిదీపట్నం వెళ్లే వాహనాలకు ఎదురుగా ఉన్న రోడ్డులో ఓ లైన్ కేటాయించడంతో ఖాజాగూడ, షేక్‌పేట మీదుగా సజావుగా వెళ్తున్నారు. సీపీ అవినాశ్ మహంతి, ట్రాఫిక్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నాం.

- గణేష్‌పటేల్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

భాషా సంస్కృతుల పరిరక్షకుడు 'వరప్రసాద్ రెడ్డి'

- సాహిత్య, సేవా రంగాల్లో సేవలను కొనియాడిన వక్తలు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రాణాధారమైన టీకాలను మానవాళికి అందించడమే కాకుండా, తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణను ఒక మహోద్యమంలా నిర్వహిస్తున్న మానవతావాది శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకుడు వరప్రసాద్‌రెడ్డి అని ఆచార్య ఎల్లూరి శివారెడ్డి కొనియాడారు. ఆయన ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందిస్తూ, సమాజంపై తన బాధ్యతను నిర్వర్తిస్తున్న సౌజన్యశీలి అని శ్లాఘించారు. శాంతా వసంతా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్తు సభామందిరంలో మనసు ఫౌండేషన్ నిర్వాహకుడు మన్నం వెంకటరాయుడుకు 'వేంకటరమణారెడ్డి సాహితీ సేవా రత్న' పురస్కారాన్ని, ప్రఖ్యాత సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు 'డా.వరప్రసాద్‌రెడ్డి ఉత్తమ సాహితీవేత్త' అవార్డును తెలంగాణ ప్రభుత్వ మాజీ సలహాదారుడు కేవీ రమణాచారి చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు పురస్కారాన్ని అందజేశారు.

అనంతరం రమణాచారి మాట్లాడుతూ తల్లిదండ్రులు శాంత, వేంకట రమణారెడ్డి స్మారకంగా సాహితీమూర్తులు, కళాకారులను ప్రోత్సహిస్తూ అవార్డులు ఇవ్వడం గొప్పవిషయం అని ప్రశంసించారు. భాషా సంస్కృతుల పట్ల అపారమైన గౌరవంతోనే సమాజానికి తమవంతు బాధ్యతగా సేవలందిస్తోన్న కవులు, కళాకారులను గుర్తించి, ఆ సేవామూర్తులను ప్రతి ఏటా సత్కరిస్తున్నామని శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకుడు పద్మభూషణ్ అవార్డు గ్రహీత వరప్రసాద్‌రెడ్డి తెలిపారు. మనసు ఫౌండేషన్ ద్వారా మన్నం వెంకటరాయుడు చేస్తున్న సాహిత్య కృషి అనితరసాధ్యమైనది అంటూ కొనియాడారు. సుద్దాల అశోక్‌తేజ పాటలకు తాను అభిమాని అని వరప్రసాదరెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధానకార్యదర్శి జె.చెన్నయ్య, శాంతా వసంతా ట్రస్ట్ కార్యదర్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు.


సుద్దాల అశోక్‌తేజ, మన్నం వెంకటరాయుడుకు పురస్కారాల ప్రదానోత్సవం.. చిత్రంలో వరప్రసాదరెడ్డి, రమణాచారి

ధ్యానంతోనే శారీరక, మానసిక ప్రశాంతత

గచ్చిబౌలి, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు శ్వాస మీద ధ్యాస పెట్టాలని, ధ్యానం శక్తిని మేల్కోపుతుందని, మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యం పెంపొందిస్తుందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక సాంస్కృతిక శాఖ, రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల ప్రారంభోత్సవానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలును ప్రారంభించారు. ముందుగా రామకృష్ణమిషన్ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తొలి ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలు గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రోజు ప్రతి ఒక్కరు కొంత సమయం ధ్యానం చేసి ఆరోగ్యంగా ఉండాలని పిలుపు నిచ్చారు.

కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కేశవరావు, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రామచంద్రమిషన్ అధ్యక్షులు కమలేష్ డి పటేల్‌తో పాటు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నాయకులు, సీనియర్ నాయకులు రఘునాథ్‌రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, నరేందర్, రామకృష్ణమిషన్ సభ్యులు పాల్గొన్నారు.


గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

అనుమతులు లేని నిర్మాణాలు సీజ్

గచ్చిబౌలి, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు ఉపేక్షించేది లేదని, ఎంతటి వారైన కఠిన చర్యలు తీసుకుంటామని టౌన్‌ప్లానింగ్ ఏసీపీ వెంకటరయణ హెచ్చరించారు. శనివారం సర్కిల్ పరిధిలోని అంజయ్యనగర్, సిద్ధిఖ్‌నగర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవనాలను సీజ్ చేశారు. శనివారం సుమారు 25 భవనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. వారం రోజులుగా సుమారు 50 నిర్మాణాలను సీజ్ చేశామని ఏసీపీ పేర్కొన్నారు. గచ్చిబౌలి పోలీసుల బందోబస్తు మధ్య ఈ కార్యక్రమం నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో అనుమతి లేని నిర్మాణాలను సీజ్ చేస్తామన్నారు.

జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవనాలు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది, గచ్చిబౌలి పోలీసులు పాల్గొన్నారు.


అక్రమ నిర్మాణాలను సీజ్ చేస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

హైదర్‌నగర్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ వీకర్ సెక్షన్‌కాలనీ, వెంకటేశ్వర్‌నగర్ ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో సీఓ పాపగౌడ్ సిబ్బందితోపాటు కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న 50 మంది లబ్ధిదారులు వస్తే వారిలో సుమారు 30 మంది వరకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఆన్‌లైన్‌లో ఎంట్రీ లేదని చెబుతున్నారని, 20 మందిలో కూడా వాళ్ల ఐదు స్కీంలకు దరఖాస్తు చేసుకుంటే ఏదో ఒకటి, రెండు స్కీంలు మాత్రమే ఆన్‌లైన్‌లో ఎంట్రీలు ఉన్నాయని సర్వే అధికారులు చెబుతున్నారని తెలిపారు. దీనిబట్టి చూస్తుంటే మా డివిజన్‌లో దరఖాస్తు చేసుకున్న వారిలో కనీసం 40 శాతం కూడా ఎంట్రీ కాలేదని, ఏడాది అవుతున్నా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు.

అసలు ఇందిరమ్మ ఇళ్లు ఎక్కడ కడుతున్నారని ప్రశ్నించారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ఇళ్లు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. దరఖాస్తు దారులు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు

భెల్‌కాలనీ, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ధనుర్మాసంలో నెలరోజుల పాటు నిర్వహించే ధనుర్మాస తిరుప్పావై మహోత్సవాలు భెల్ టౌన్‌షిప్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, ఎంఐజీ శ్రీరామాలయంలో ఘనంగా జరుగుతున్నాయి. వేంకటేశ్వర, యోగేశ్వర దేవస్థానంలోని శ్రీగోదాదేవి అమ్మవారి ఆలయంలో ధను సంక్రమణం ఆరంభం సందర్భంగా ధనుర్మాస తిరుప్పావై ఉత్సవాలను వైభవంగా నిర్వహిసున్నారు. ఉదయం నిత్య పూజలతో పాటు విశేష అభిషేకాలు, అర్చనలు ఘనంగా జరుగుతున్నాయి. గోదాదేవి ఆలయంలో అమ్మవారికి విశేష ఫల పంచామృతాభిషేకం, అర్చనలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు.. దేవాలయ మహామండపంలో ఏర్పాటు చేసిన వైకుంఠ నివాసంతో శ్రీమహావిష్ణువు, లక్ష్మీదేవి విగ్రహాలన ఏర్పా టు చేసి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. భెల్ ఎంఐజీ కాలనీలోని రామాలయంలో ప్రతిరోజు ఉదయం రామాలయంలో శ్రీగోదా శ్రీ కృష్ణుల ఆరాధన, తిరుప్పావై అనుసంధానం తదితర విశేష పూజలను నిర్వహిస్తున్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్య ప్రాజెక్ట్ సౌజన్యంతో డాక్టర్ వోలేటి రవికుమార్‌చార్య స్వామిచే తిరుప్పావై ప్రవచనాలను జరిగగా తిరుప్పావై ప్రవచనాల్లో కాలనీవాసులు పాల్గొన్నారు.


చెరువును పరిశీలిస్తున్న ఇంజనీర్ల బృందం

చాకలివాని కుంట చెరువు పరిశీలన

గచ్చిబౌలి, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని చాకలివాని కుంట సుందరీకరణ కోసం ఇరిగేషన్, జీహెచ్ఎంసీ అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని చెరువుపక్కనే ఉన్న ఆదర్శనగర్ కాలనీ వాసులకు జీహెచ్ఎంసీ ఇంజనీర్ల బృందం హామీ ఇచ్చారు. శనివారం జోనల్ ఎస్ఈ శంకర్ ఆధ్వర్యంలో సర్కిల్ డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, ఈఈ దుర్గాప్రసాద్ బృందం చాకలి చెరువును పరిశీలించారు. కాలనీకి చెందిన లక్ష్మీనాయుడు అనే గృహిణి నవంబరులో రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి ఉత్తరం రాసింది. చాకలి చెరువు వల్ల ఆదర్శనగర్ కాలనీ వాసులం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, కాలనీ పక్కనే చెరువు ఉండటంతో దోమల బెడద తీవ్రంగా ఉందని, చెరువు మురుగునీరు, గుర్రపుడెక్క నిండిపోయి ఉందని, పలు మార్లు జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదని, సీఎం రేవంత్‌రెడ్డి శ్రద్ధ తీసుకుని చెరువును సుందరీకరించి సీసీ రోడ్లు, గుర్రపుడెక్క తొలగింపు, చెరువు నీటి కొలను ఏర్పాటు చేయాలని ఆమె లేఖలో కోరారు. దీనికి స్పందించిన అధికారులు జీహెచ్ఎంసీ అధికారులను పురమాయించడంతో శనివారం చెరువును పరిశీలించారు. అనంతరం చెరువులు తమ పరిధిలో ఉండవని, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ సంయుక్తంగా చెరువును అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి సర్కిల్ ఇంజనీర్ల బృందం, కాలనీ వాసులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాను పరిశీలించిన కార్పొరేటర్

హైదర్‌నగర్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఆల్విన్‌కాలనీ ఫేజ్-1లో ఉన్న బస్తీ దవాఖానాను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు రోగులకు అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. దవాఖానాకువచ్చే రోగులకు వైద్యులు ప్రేమతో కూడిన వైద్యం అందించాలని సూచించారు. దవాఖానాలో మాత్రల కొరత ఉందని తన దృష్టికి వచ్చిందని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, పోశెట్టిగౌడ్, వెంకటేష్‌గౌడ్, కుమారచారి, రాంరెడ్డి, రఘు, నరసింహ రెడ్డి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

తల్లి మందలించిందని కుమారుడు ఆత్మహత్య


నిఖిల్‌గౌడ్(ఫైల్)

మియాపూర్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఇంట్లో ఖాళీగా ఉంటూ ఏ పనిచేయకుండా తిరుగుతున్న కొడుకును తల్లి మందలించడంతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మియాపూర్ న్యూకాలనీలో మమత తన కుమారుడు నిఖిల్‌గౌడ్(22), కుమార్తె స్వర్ణలతతో కలిసి నివాసం ఉంటుంది. నిఖిల్‌గౌడ్ ఓ మెకానిక్ షెడ్ పనిచేసి ఏడాది క్రితం మానివేశాడు. ఏడాదిగా ఇంటిలోనే ఉంటూమద్యం తాగుతున్నాడు. దీంతో తల్లి మమత కొడుకుని ఎన్నాళ్లు ఖాళీగా ఉంటాం, ఏదైన పనిచేసుకుంటే బాగుంటుందని మందలించింది. దీంతో మనస్తాపానికి గురైన నిఖిల్‌గౌడ్ గదిలోకి వెళ్లి కేబుల్‌వైర్‌తో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎంతకి తలుపులు కొట్టినా తీయకపోవడంతో చుట్టుపక్కల వారు వచ్చి తలుపులు పగులగొట్టి నిఖిల్ గౌడ్‌ను కిందకు దించి ఆస్పత్రికి తరలించిగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రాఫ్ట్ మేళా.. భళా!

ఆకట్టుకుంటున్న చేనేత ఉత్పత్తులు ● అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు


క్రాఫ్ట్ మేళాలో సందర్శకులు



శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న కళాకారులు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ శిల్పారామంలో కేంద్ర జౌళిశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా క్రాఫ్ట్ మేళాలో చేనేత హస్తకళా ఉత్పత్తులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. డిసెంబరు 31 వరకు కొనసాగనున్న ఈ మేళాలో పలు రాష్ట్రాలకు చెందిన చేనేత వస్త్రాలు, గద్వాల్, పోచంపల్లి, నారాయణపేట, వరంగల్ దార్రిస్, శ్రీకాళహస్తి చెక్క బొమ్మలు, టెర్రకోట, వుడ్‌కార్వింగ్, గుజరాత్ డ్రెస్సెస్, బ్యాగులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. శనివారం రిచ్మండ్, వర్జీనియా యునైటెడ్ స్టేట్స్ నుంచి వచ్చిన అమేయ కింగ్ బృందం అనూష, ఉదితా, వింధ్య, కూచిపూడి నృత్య ప్రదర్శనలు అలరించాయి. సిద్ధేంద్ర శృతి, హనుమాన్ చాలీసా, తిల్లాన, మంగళం లాస్య ధృత వారు మోహినియాట్టం, ఒడిశా నృత్య ప్రదర్శనలో చౌక్కెట్టు, నమ్మి, బసంత్ పల్లవి, వక్రతుండ, ధనశ్రీ తిల్లాన అంశాలను ప్రదర్శించారు. ఆల్ ఇండియా క్రాఫ్ట్ మేళాలో 450 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

శ్మశానవాటికలో సదుపాయాలు నిల్!

● అంత్యక్రియలు నిర్వహించుకోలేని దుస్థితి ● అధికారుల నిర్లక్ష్య వైఖరి


శ్మశానవాటికలో పేరుకుపోయిన చెత్త


యాదవుల శ్మశానవాటిక

షాపూర్‌నగర్, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): సూరారం డివిజన్ రాజీవ్‌గాంధీనగర్, మెట్‌కానీగూడల మధ్య ఉన్న యాదవుల శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. సర్వే నంబర్ 79లో ఈ శ్మశానవాటిక 30 గుంటల్లో విస్తరించి ఉంది. శ్మశానవాటిక స్థలం అంతా చెత్తతో నిండిపోయి కాలు పెట్టడానికి వీలులేకుండా మారింది. దీని నిర్వహణను పట్టించుకోవాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు.

దీంతో మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించుకోలేని దుస్థితి నెలకొంది. పలుమార్లు అధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకునే వారే లేరని ఇక్కడ దహన సంస్కారాలు నిర్వహించేవారు వాపోతున్నారు.

యాదవుల శ్మశానవాటిక అభివృద్ధి గురించి ఆ సంఘ నాయకులు పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే, జోనల్ కమిషనర్‌కు వినతి పత్రాలు సమర్పించడం కూడా జరిగిందంటున్నారు. ఇక్కడకు రాజీవ్‌గాంధీనగర్, మెట్‌కానీగూడ, చుట్టుపక్కల కాలనీలకు చెందినవారు దహన సంస్కారాలకు వస్తుంటారు.

సుమారు 50 సంవత్సరాలుగా ఈ బాధలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

సదుపాయాలు కల్పించాలి



ఎన్నోసార్లు అధికారులకు అభివృద్ధి గురించి వినతిపత్రాలు అందజేశాం. ప్రహరీ లేక చుట్టుపక్కలవారు చెత్తను ఇక్కడే వేస్తున్నారు. అంత్యక్రియలు నిర్వహించుకోనేందుకు ఇబ్బందులు పడుతున్నాము. శ్మశానవాటికలో బోరు వేయాలి.

– పరుష శ్రీనివాస్‌యాదవ్, డైరెక్టర్ పీఏసీఎస్

అధికారుల నిర్లక్ష్యమే కారణం



అధికారుల నిర్లక్ష్యం కారణంగానే శ్మశానవాటిక అభివృద్ధికి నోచుకోలేదు. అంత్యక్రియలు నిర్వహించేందుకు ఎన్నో ఇబ్బందులు పడుతున్నాం. శ్మశాన వాటికలో పేరుకుపోయిన చెత్తతో కాలుపెట్టలేని దుస్థితి నెలకొంది. యాదవుల పట్ల అధికారులు, ప్రజాప్రతినిధులు దయ తలచి అభివృద్ధి పరచాలి.

– పి. గోపాల్‌యాదవ్, అధ్యక్షుడు, మెట్‌కానీగూడ

అధ్వానంగా అంతర్గత రహదారులు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ హైదరాబాద్ అని గొప్పలు చెప్పుకోవడానికే తప్ప అభివృద్ధి మాత్రం మచ్చుకైనా కన్పించడంలేదు. శిథిలావస్థలో అంతర్గత రహదారులు, అక్కడక్కడ గుంతలు పడిన రోడ్లు, కంకర తేలిపోవడం దర్శనమిస్తున్నాయి. కొన్ని కాలనీలలో సంవత్సరాల క్రితం వేసిన డ్రైనేజీ పైప్‌లైన్‌లకు ప్యాచ్‌వర్క్‌లు చేయలేదు. కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూమాణిక్యనగర్ 3వ నంబరు రోడ్డులో నేటికీ సీసీ రోడ్డు వేయలేదు. ఎన్నో సంవత్సరాలుగా తాము కంకర తేలిన రోడ్డుతోనే కాలం వెళ్లదీస్తున్నామని, సీసీ రోడ్డు వేయాలని అధికారులు, పాలకులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మహేంద్రనగర్ నుంచి కాకతీయనగర్ వెళ్లే రోడ్డులో మ్యాన్‌హోల్ వద్ద గుంతలు ఏర్పడ్డాయి. పద్మానగర్ ఫేజ్-2 బ్యాంక్‌కాలనీ సరిహద్దులోనూ గుంతలు దర్శనమిస్తున్నాయి. వాజ్‌పాయినగర్ చివరి వీధి నుంచి ప్రసూననగర్ వెళ్లేందుకు మట్టిరోడ్డే దిక్కు. ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి దాపురించిందని, తమ సమస్యలను పట్టించుకుని పరిష్కరించేవారే లేరని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యలకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పరిశీలిస్తాం

ఈ విషయంపై ఉప కమిషనర్ నర్సింహను వివరణ కోరగా ప్రస్తుతం పలు కాలనీల్లో రోడ్లు వేయడం జరుగుతోంది. సీసీ రోడ్డు వేయని ప్రాంతాలను క్షేత్రస్థాయి పరిశీలిస్తున్నామన్నారు. రోడ్లు శిథిలమైన ప్రాంతాల్లో మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.


మహేంద్రనగర్‌లో మ్యాన్‌హోల్ వద్ద గుంతలు


వాజ్‌పాయినగర్ నుంచి ప్రసూననగర్ వెళ్లే మట్టిరోడ్డు

బఫర్‌జోన్‌లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత


ఎక్స్‌కవేటర్‌తో కూల్చివేసిన నిర్మాణం

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): దూలపల్లి లింగంచెరువు బఫర్‌జోన్‌లో వెలిసిన అక్రమ నిర్మాణాన్ని కొంపల్లి మున్సిపల్, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ అధికారులు శనివారం ఎక్స్‌కవేటర్‌తో కూల్చివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువు, బఫర్ ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేపడితే రెవెన్యూ చట్టం ప్రకారం చర్యలు తీసుకొని, నిర్మాణాలను కూల్చి వేస్తామన్నారు. చెరువు చుట్టుపక్కల స్థలాలను కొనుగోలు చేసేవారు ఒకటికి రెండుసార్లు అన్నివిధాలుగా చూసుకొని కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ స్వప్న, టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేవాలయాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

● జీడిమెట్ల సీఐ మల్లేశం


సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ మల్లేశం

పేట్ బషీరాబాద్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): దేవాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జీడిమెట్ల సీఐ మల్లేశం కాలనీవాసులకు సూచించారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్ శ్రీరామలింగేశ్వర స్వామి అభయాంజనేయస్వామి దేవాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను ఆయన స్థానిక అసోసియేషన్ సభ్యులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు కాలనీలోనే కాకుండా దేవాలయాల పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నప్పుడే ఏదైనా సంఘటన చోటు చేసుకున్నప్పుడు త్వరగా ఛేదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సభ్యులు సత్యనారాయణ, తిమ్మయ్య, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మీనాథ్, ఎల్లయ్య, సాయికుమార్, కమలాబాయి, నవీన్, రాజిరెడ్డి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయశాఖ భూములను పరిరక్షించాలని వినతి


డీటీకి వినతిపత్రం అందజేస్తున్న యువకులు

పేట్ బషీరాబాద్, డిసెంబరు 21(ఆంధ్ర జ్యోతి): పేట్‌బషీరాబాద్ సర్వే నంబర్ 42లో దేవాదాయశాఖకు చెందిన భూమిని పరిరక్షించాలని కుత్బుల్లాపూర్ మండల డిప్యూటీ తహసీల్దార్ మల్లిఖార్జునరావుకు గ్రామస్తులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ భూమిలో రాయిచందని బిల్డర్స్ అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారని, వాటిని నిలిపివేసి దేవాదాయశాఖకు చెందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు పాల్గొన్నారు.


అంతర్జాతీయ ముగింపు సంస్థల సదస్సులో పాల్గొన్న పలు దేశాల ప్రతినిధులు

ముగిసిన అంతర్జాతీయ సదస్సు

నిజాంపేట్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): వీఎన్ఆర్ విజేఐఈటీలో మూడురోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. ఈ సదస్సులో ఐఈఈఈ హైదరాబాద్ విభాగం మేథ్స్ వర్క్స్ సంస్థలు సాంకేతిక ప్రయోజకులుగా వ్యవహరించారు. యూఎస్ఏ, జపాన్‌లతో సహా భారతదేశంలోనే వివిధ ప్రాంతాల నుంచి సాంకేతిక నిపుణులు, పరిశోధకులు, అధ్యాపకులు, పరిశ్రమకు చెందిన నిష్ణాతులు పాల్గొన్నారు. ఈ ముగింపు సదస్సులో జపాన్‌లోని డమాస్కస్ సంస్థ హకీహీకో, బెంగుళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో మెదడు పరిశోధన కేంద్రం సంచాలకులు డాక్టర్ కేవీఎస్ హరి, అంతర్జాల వేదిక ద్వారా పాల్గొన్నారు. పరిశోధకులు నైతిక విలువలకు తగిన ప్రాధాన్యతను ఇస్తూ, తమ పరిశోధనా పత్రాలను రాసి ప్రచురించే ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డాక్టర్ సిగియామ ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీఎస్ హరి, డాక్టర్ వై.పద్మసాయి ఉన్నారు.


ఎన్నికైన అధ్యక్షులతో జేకే శేఖర్ యాదవ్

జగద్గిరిగుట్ట బూత్‌స్థాయి అధ్యక్షుల ఎన్నిక

జీడిమెట్ల, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ జగద్గిరిగుట్ట 126 డివిజన్ శక్తి కేంద్రం ఇన్‌చార్జి జేకే శేఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో శనివారం బూత్ అధ్యక్షులను ఎన్నుకున్నారు. స్వాతి స్కూల్ 343-గండిరాజు యాదవ్, 331 అభ్యుదయ స్కూల్ బూత్- రజిత, 332-నాగరాజుయాదవ్, 333-ఉజ్వల్ యాదవ్, 334-గౌతమిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు సురేష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పున్నారెడ్డి, రమేష్‌యాదవ్ పాల్గొన్నారు.

రోడ్డుపైనే వాటర్ ట్యాంకర్.. నిలిచిపోయిన ట్రాఫిక్

నిజాంపేట్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): రోడ్డుమధ్యలో వాటర్ ట్యాంకర్ నిలిపి, నీటిని సరఫరా చేస్తున్న వాటర్ ట్యాంకర్ నిర్వాహకుల కారణంగా ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారుతోంది. ఈ ఘటన శనివారం నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతినగర్ ప్రధాన రహదారిలో జరగడంతో రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

ఈ ప్రాంతంలో ప్రతినిత్యం ఇలా జరుగుతోందని స్థానికులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్య లేకుండా చేయాలని కోరుతున్నారు.


రోడ్డుమధ్యలో ప్రైవేట్ ట్యాంకర్ ద్వారా ఓ ఇంటి వద్ద నీటిని విడుదల చేస్తున్న నిర్వాహకుడు

ఘనంగా గణితశాస్త్ర దినోత్సవం


విద్యార్థులు రూపొందించి ప్రాజెక్ట్‌తో కేఎం ప్రతాప్ తదితరులు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్‌లోని నందానగర్ కృష్ణవేణి ట్యాలెంట్ స్కూల్‌లో జాతీయ గణితశాస్త్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు కేఎం ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనశాలను తిలకించారు.

గణితం గురించి ఉపన్యాసం చేసిన విద్యార్థులకు ఆయన బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితశాస్త్రంలోని అంకెలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకుంటూ ముందుకెళ్లినప్పుడే మంచి ఫలితాలను సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రేమావతి, కరస్పాండెంట్ అశోక్, ఉపాధ్యాయులు సౌజన్య, లావణ్య, నీలవేణి, పార్వతి, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్‌లో

ప్రతీ విద్యార్థి చిన్నతనం నుంచే గణితంపై ఆసక్తి పెంచుకోవాలని ఎన్ఎంసీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్ అన్నారు. నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ జయంతి సందర్భంగా విద్యార్థులు మేథ్స్ మేళాను నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఎన్ఎంసీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ గణితం మానవ సామాజిక అభివృద్ధి ఎంతో ముఖ్యమని, గణిత శాస్త్రం లేకుండా మానవ ప్రగతి అభివృద్ధిని ఊహించలేమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రంగనాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులతో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

షాపూర్‌నగర్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా షాపూర్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని ఏఈ ఈఎస్ ఆర్.క్రిష్ణ తెలిపారు. జీడిమెట్లలోని ఆంధ్రా పాలిమర్స్ 11కేవీ ఫీడర్ పరిధిలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు, జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియా ఫేజ్-5లోని 33కేవీ పరిధిలో మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 3గంటల వరకు, ఫాక్స్‌సాగర్ 11కేవీ ఫీడర్ ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. దీంతోపాటు చెట్లు తొలగించే కార్యక్రమం ఉన్నట్లు తెలిపారు. విద్యుత్ అంతరాయానికి చింతిస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

పేకాట స్థావరంపై దాడి

● రూ.21,540లు, 8 ఫోన్‌లు స్వాధీనం

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): గుట్టుచప్పుడు కాకుండా పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేసి, ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి 8 సెల్‌ఫోన్లు, రూ. 21,540 లను స్వాధీనం చేసుకున్నారు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం జీడిమెట్ల గ్రామంలోని ఖాళీస్థలంలో వేసిన షెడ్డులో పేకాట ఆడుతున్న సమాచారం అందుకున్న పోలీసులు దాడిచేసి, వారిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదవారికి అండ

షాపూర్‌నగర్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్ పేదవారికి ఎంతో అండ అని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. శనివారం షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అలీం ఉద్దీన్ అన్సారి, తలారి సంపత్, కమల, డి.లక్ష్మీలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దుర్గారావు, చాంద్ బాషా, మల్లం శ్రీను, గుబ్బల రమణ, సురేంద్, రజాక్, చోటు, తోకల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.


బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న శ్రీశైలంగౌడ్


సమావేశానికి హాజరైన తల్లిదండ్రులు

పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

గాజులరామారం, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కృషి చేయాలని గాజులరామారం జెడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు అశోక్‌రెడ్డి అన్నారు. శనివారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాలలో ఎలా చదువుతున్నారు, ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి మొదలైన వాటిని తల్లిదండ్రులకు వివరించారు.

అనంతరం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రసంగిస్తూ భవిష్యత్తులో అనుకున్నది సాధించాలంటే విద్యార్థులు కష్టపడేతత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. అలాగే ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతో పాటు, సమాజంలో జరుగుతున్న సంఘటనలను గమనించాలని సూచించారు. మంచిమార్గంలో వెళ్లి, తాము ఎంచుకున్న రంగంలో ఎదగాలని సూచించారు. ఈ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

మెట్రోలో మహిళల భద్రతకు ప్రాధాన్యం

(5వ పేజీ తరువాయి)

వరకు మహిళా కెప్టెన్ల ద్వారా ఫస్ట్‌మైల్, లాస్ట్‌మైల్ కనెక్టివిటీని అందిస్తే ఆ వర్గానికి చెందిన ప్రయాణికులకు మరింత ధైర్యం, అనుకూలత ఉంటుందన్నారు. నగరంలో మెట్రో రెండోదశ విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఓల్డ్‌సిటీలో త్వరలో కూల్చివేత పనులను ప్రారంభిస్తామన్నారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 1100 ఆస్తులు మెట్రో నిర్మాణంలో పోతున్నాయని, ఆస్తులు కోల్పోతున్నవారికి గజానికి రూ.81వేల పరిహారం అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

గ్రీన్ ట్యాక్సీలు తీసుకొస్తాం: వరదరాజన్

రానున్న రోజుల్లో నగరంలో ఫస్ట్‌మైల్, లాస్ట్‌మైల్ కనెక్టివిటీ కింద మెట్రో స్టేషన్ల నుంచి రోజుకు 2 లక్షల మందికి సేవలందిస్తామని ఎల్‌అండ్‌టీ చీఫ్ స్ట్రాటజిక్ ఆఫీసర్ మురళీవరదరాజన్ అన్నారు. ప్రధానంగా గ్రీన్ ట్యాక్సీలను అందుబాటులోకి తీసుకొచి కాలుష్యాన్ని అరికట్టేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. ఎల్ అండ్‌టీ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రిషివర్మ మాట్లాడుతూ 2021లో ర్యాపిడో సంస్థతో తాము ఒప్పందం చేసుకున్నామని, ప్రస్తుతం రోజుకు 45వేల మంది ఫస్ట్‌మైల్, లాస్ట్‌మైల్ కనెక్టివిటీని సేవలు పొందుతున్నారని, రానున్న రోజుల్లో 75వేల మంది వినియోగించుకునేలా కృషి చేస్తామన్నారు. ర్యాపిడో కోఫౌండర్ పవన్ మాట్లాడుతూ.. నగరంలో బైక్‌లు, ఆటోలు, కార్ల ద్వారా తాము ప్రతిరోజు 2.7 లక్షల మందికి సేవలందిస్తున్నట్లు చెప్పారు. మెట్రో స్టేషన్ల నుంచి 0-3 కిలోమీటర్ల వరకు 30, 3-4 కిలోమీటర్లకు రూ.40, 4-5 కిలోమీటర్లకు రూ.50 చొప్పున చార్జీలను తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎల్‌అండ్‌టీ అధికారులు, ర్యాపిడో సిబ్బంది పాల్గొన్నారు.

భాషా సంస్కృతుల పరిరక్షకుడు 'వరప్రసాద్ రెడ్డి'

● సాహిత్య, సేవా రంగాల్లో సేవలను కొనియాడిన వక్తలు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రాణాధారమైన టీకాలను మానవాళికి అందించడమే కాకుండా, తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణను ఒక మహోద్యమంలా నిర్వహిస్తున్న మానవతావాది శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకుడు వరప్రసాద్‌రెడ్డి అని ఆచార్య ఎల్లూరి శివారెడ్డి కొనియాడారు. ఆయన ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందిస్తూ, సమాజంపై తన బాధ్యతను నిర్వర్తిస్తున్న సౌజన్యశీలి అని శ్లాఘించారు. శాంతా వసంతా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్తు సభామందిరంలో మనసు ఫౌండేషన్ నిర్వాహకుడు మన్నం వెంకటరాయుడుకు 'వేంకటరమణారెడ్డి సాహితీ సేవారత్న' పురస్కారాన్ని, ప్రఖ్యాత సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు 'డా.వరప్రసాద్‌రెడ్డి ఉత్తమ సాహితీవేత్త' అవార్డును తెలంగాణ ప్రభుత్వ మాజీ సలహాదారుడు కేవీ రమణాచారి చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు పురస్కారాన్ని అందజేశారు.

అనంతరం రమణాచారి మాట్లాడుతూ తల్లిదండ్రులు శాంత, వేంకట రమణారెడ్డి స్మారకంగా సాహితీమూర్తులు, కళాకారులను ప్రోత్సహిస్తూ అవార్డులు ఇవ్వడం గొప్ప విషయం అని ప్రశంసించారు. భాషా సంస్కృతుల పట్ల అపారమైన గౌరవంతోనే సమాజానికి తమ వంతు బాధ్యతగా సేవలందిస్తోన్న కవులు, కళాకారులను గుర్తించి, ఆ సేవామూర్తులను ప్రతి ఏటా సత్కరిస్తున్నామని శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకుడు పద్మభూషణ్ అవార్డు గ్రహీత వరప్రసాద్‌రెడ్డి తెలిపారు. మనసు ఫౌండేషన్ ద్వారా మన్నం వెంకటరాయుడు చేస్తున్న సాహిత్య కృషి అనితరసాధ్యమైనది అంటూ కొనియాడారు. సుద్దాల అశోక్‌తేజ పాటలకు తాను అభిమాని అని వరప్రసాదరెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధానకార్యదర్శి జె.చెన్నయ్య, శాంతా వసంతా ట్రస్ట్ కార్యదర్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు.


శాంతా వసంతా ట్రస్ట్ ఆధ్వర్యంలో సుద్దాల అశోక్‌తేజ, మన్నం వెంకటరాయుడుకు పురస్కారాల ప్రదానోత్సవం.. చిత్రంలో వరప్రసాద్‌రెడ్డి, రమణాచారి తదితరులు

హైడ్రా, నూతన మున్సిపల్ చట్టంపై పునరాలోచించాలి : ఎమ్మెల్సీ


ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): కరోనా సమయంలో ప్రజలు ఏరకంగా భయపడ్డారో, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత హైడ్రాను తీసుకువచ్చినప్పుడు పేద ప్రజలు నిద్ర లేని రాత్రిళ్లు గడిపారని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శాసనమండలిలో తన గళాన్ని విప్పారు. శాసనమండలిలో శనివారం ఆయన మాట్లాడుతూ హైడ్రా, నూతన మున్సిపల్ చట్టం వంటి వాటిపై ప్రభుత్వం పునరాలోచించాలని అన్నారు. అదేవిధంగా కామారెడ్డిలో జరిగిన సభలో బీసీ రిజర్వేషన్ పెంపుకు ఇచ్చిన హామీ ఏమైందన్నారు. హైడ్రా రాగానే ఆదివారాలు, కోర్టు సెలవు దినాలు చూసుకొని, అడ్డగోలుగా కూల్చివేతలు చేపట్టడంతో కొనుగోలుదారులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. హెచ్ఎండీఏ, మున్సిపల్, జీహెచ్ఎంసీ అనుమతులు ఉన్న ఇళ్లను కూల్చివేయడం దుర్మార్గం అన్నారు. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఈ విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నా అని శంభీపూర్ రాజు అన్నారు.

కోదండరాంకు ఉద్యమకారుల అభినందనలు

జీడిమెట్ల, డిసెంబరు 21(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, 250గజాల స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సమావేశాల్లో ప్రస్తావించడంతో తెలంగాణ ఉద్యమకారుల వేదిక అధ్యక్షుడు ముదిరెడ్డి అశోర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కోదండరాంకు వేదిక తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఉద్యమకారులను గుర్తించాలని ప్రభుత్వానికి తెలియజేయడం అభినందనీయమన్నారు.